క్లుప్తంగా

రెడ్‌క్రాస్ చేయూత



కోడూరు: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతనిచ్చారు. మండలంలోని నక్కవానిదారి గ్రామానికి చెందిన అప్పికట్ల ఆంజనేయులు నివాస గృహం ఇటీవల జరిగిన ప్రమాదంలో అగ్నికి ఆహుతయ్యింది. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు బాధితుడికి గృహోపకరణాలు, టార్పాలిన్ పట్టా, 25 కేజీల బియ్యం, కూరగాయలను అందించారు. సొసైటీ మండల చైర్మన్ వేజండ్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోటట శ్రీనివాసరావు, సభ్యులు జొన్నా రవి శంకర్, రేపల్లె యోగప్రకాష్, గోనా వేణు, మోపిదేవి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి సారె సమర్పణ



అవనిగడ్డ: స్థానిక గీతామందిరంలో గోదాదేవి అమ్మవారికి బుధవారం భక్తులు సారె సమర్పించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 200 మంది భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలు పలు రకాల మిఠాయిలు, చలిమిడి, పండ్లు, ఆకు, వక్క సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ తుంగల సుమతీదేవితో పాటు పలువురు ప్రముఖులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల బహూకరణ



వెంకటాపురం(మోపిదేవి): మండలంలోని పలు ప్రార్థనా మందిరాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో సియోను గాస్పెల్ మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరంలో అబ్బూరి విజయపాల్ (నాగరాజు) పేద మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. దైవసేవకులు, విశ్వాసకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుందరకాండ మహాయజ్ఞం



మచిలీపట్నంటౌన్: నగరంలోని మాచవరంలో శ్రీ సువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం శ్రీమత్సుందరకాండ మహాయజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ నెల 11వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం పలు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి హోమం ప్రారంభించారు. పొక్కునూరి శ్రీనివాసశర్మ చేసిన సుందరకాండ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఘంటసాల: స్థానిక విద్యావనరుల కేంద్రంలో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో-1 ఎస్.శివశంకరరావు బుధవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు కొమ్ముకూరి సాల్మన్ రాజు, అయినపూడి సాయిజ్యోతి, ఎస్.శ్యామల, శ్రీనివాసరావు, దశరథ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

అవనిగడ్డ/ఘంటసాల: మండల పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలు చర్చిల్లో మంగళవారం అర్ధరాత్రి, బుధవారం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. స్థానిక పంచాయతీ పరిధిలోని కోటగిరిలంక ఆర్‌సీఎం చర్చిలో జరిగిన వేడుకల్లో ఫాదర్ బాలా, ఫాదర్ సురేష్ మెర్లో నూతన సంవత్సర సందేశాన్ని అందించారు. సీబీఎం, పెంతెకోస్తు, ఎల్ఈఎఫ్, సీబీసీఎన్సీతో పాటు పలు చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఘంటసాల మండలంలో గిల్గాలు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దైవజనురాలు కావూరి దేవమణి ధనరాజు సమక్షంలో ఘంటసాల, తాడేపల్లి చర్చిల్లో ఆరాధనల్లో పాస్టర్లు కె.దానియేలు రాజు, నవీన్ బాబు, ప్రేమ్‌చంద్, సతీష్ పాల్, దాని సందేశం ఇచ్చారు.

అంబరాన్నంటిన నూతన సంబరం



పేర్నినాని దంపతులకు గజమాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాము దంపతులు



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



పెడనలో మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది

- ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు
- అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు
- మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లో ఉత్సాహంగా వేడుకలు

పెడన: నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల వ్యాప్తంగా కొత్త సంవత్సర వేడుకలు ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి కేక్ కటింగ్ చేసి యువత పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. పెడనలో వైఎస్సార్ సీపీ పెడన నియోజయవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్ (రాము), ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక దంపతులకు అభినందనలు వెల్లువెత్తాయి. పెడన నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జిల్లా పరిషత్ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ ఉద్యోగులు, జెడ్పీ సిబ్బంది ఫ్లవర్ బొకెలను అందజేసి రాము, హారిక దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారందరికి రాము దంపతులు తిరిగి శుభాకాంక్షలు తెలియజేశారు.



పెడనలో శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీ అధికారులు, సిబ్బందితో ఉప్పాల రాము, హారిక దంపతులు



నాగాయలంక తూర్పు బజారులో కేక్ కట్ చేస్తున్న గృహిణులు

మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులకు..

మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ దంపతులకు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, పలువురు కౌన్సిలర్లు గరికిముక్కు చంద్రబాబు, బాబులాల్, జేయేష్, కొనసం కరుణకుమారి తదితర కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాలరావుతో పాటు మేనేజర్ ప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీపీ దంపతులకు..

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి, మాజీ ఎంపీపీ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్చుతరావు దంపతులకు వైస్ ఎంపీపీ యాదంరెడ్డి వరప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇన్‌చార్జి ఎంపీడీవో జయరాం, కార్యాలయ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అవనిగడ్డ: మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు పలువురు అధికారులు, పీఆర్‌టీయూ నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది నోటు పుస్తకాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కేక్‌కట్‌చేసి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించగా, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఆరు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయనను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో..

స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు పలు మండలాలకు చెందిన అధికారులు, కూటమి పార్టీల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలు శాఖలకు చెందిన అధికారులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జేసీ

చిలకలపూడి(మచిలీపట్నం): నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కలెక్టర్ డీకే బాలాజీకి పలువురు అధికారులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బాలాజీ దంపతులు అధికారుల శుభాకాంక్షలు స్వీకరించారు. తొలుత జేసీ గీతాంజలిశర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీవోలు కె.స్వాతి, బాలసుబ్రహ్మణ్యం, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, షారోన్, పలు శాఖల అధికారులు పుస్తకాలు, పుష్పగుచ్ఛాలు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన రెవెన్యూ డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను కలెక్టర్ డీకే బాలాజీ ఇతర అధికారులు కలిసి ఆవిష్కరించారు. పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వీరాంజనేయప్రసాద్, కార్యదర్శి ఎంవీ శ్యామ్‌నాథ్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

కోడూరు: న్యూ ఇయర్ వేడుకలు మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముంగిట్లో అందమైన రంగవల్లులు తీర్చిదిద్ది నూతన సంవత్సరానికి ఘనస్వాగతం పలికారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నేతలు వేడుకలను జరిపారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యన్నారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీ బడే గంగాధరరావు, నేతలు కోట పద్మావతి వరప్రసాద్, ఇంకొల్లు మురళీకృష్ణ తదితరులు కేక్ కట్ చేశారు. తహసీల్దార్ శ్రీనునాయక్, ఎంపీడీఓ సుధాప్రవీణ్‌కు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పూలబొకేలు అందించారు. కోడూరు పోలీస్‌స్టేషన్, పాలకాయతిప్ప మెరైన్ పోలీస్ స్టేషన్లలో సిబ్బంది వేడుకలు జరిపారు.

నాగాయలంక: కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ, గడచిన ఏడాదికి వీడ్కోలు చెప్పడానికి నాగాయలంక అంతటా మంగళవారం రాత్రి నుంచి సందడి ఆరంభమైంది. మహిళలు పలుచోట్ల కెక్‌లు కట్ చేసి పిల్లలకు పంచారు. ప్రతి ఇంటి ముంగిట గృహిణులు, యువతులు హ్యాపీ న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ తీర్చిదిద్దిన ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామంలోని ఆర్‌సీఎం, షెకీనా మినిస్ట్రీస్ తదితర చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గూడూరు: నూతన సంవత్సర వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పర్ణం మహాలక్ష్మయ్య నాయుడు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఎంపీపీ సంగా మధుసూదనరావుతో కలసి నాయుడు కేక్ కట్ చేశారు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి కామేశ్వరరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సమ్మెట జయవర్ధన్, కలపటం సర్పంచి ఐనాల శ్రీను, కో ఆప్షన్ సభ్యుడు కరీముల్లా, నాయకులు యక్కల నాగరాజు, పిండి వెంకన్న, కోళ్ల బాలకృష్ణ, జక్కా రాజేష్, ఆకూరి శ్రీను, తలుపుల ఫణి, బత్తిన త్రినాథ్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో ఓ ఇంటి ముందు తీర్చిదిద్దిన అందమైన రంగవల్లి

మచిలీపట్నంటౌన్: నగర ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నగరంలోని రామానాయుడుపేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మంగళవారం అర్ధరాత్రి రాష్ట్ర మాజీ మంత్రి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని), పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌ను కట్ చేశారు. బుధవారం ఉదయం పేర్నినాని- జయసుధ దంపతులు, పేర్నికిట్టులకు పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేర్నినాని దంపతులు పెద్ద కేక్‌ను కట్ చేశారు. పేర్నినాని దంపతులు, కిట్టుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము, నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ-నాగేశ్వరరావు దంపతులు గజమాలలు వేశారు. మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్‌లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావులకు పలువురు కార్పొరేటర్‌లకు ఉద్యోగులు, అధికారులు ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. నగర కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజుకు ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్ డీకే బాలాజీ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ గీతాంజలిశర్మ



కేక్ కట్ చేస్తున్న పేర్నినాని, జయసుధ దంపతులు చిత్రంలో మేయర్, మాజీ మేయర్, కార్పొరేటర్లు



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సంగా మధు తదితరులు



నాగాయలంక మూడో వార్డులో ప్రత్యేక ఆకర్షణగా వేసిన ముగ్గు



మాజీ ఎమ్మెల్యే సింహాద్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాగాయలంక నాయకులు



వైఎస్సార్ సీపీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఉప్పాల రాము, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక దంపతులు



కోడూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పీఆర్‌టీయూ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చిదిద్దుదాం

కలెక్టర్ డీకే బాలాజీ

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క అధికారి సహకరించాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్‌లో గతంలో ఏర్పాటు చేసిన పార్కులో పిచ్చిమొక్కలను తొలగించి, ఆ స్థానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క జిల్లా అధికారి మొక్కను నాటి దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. అధికారి ఏ మొక్కను నాటారో ఆ మొక్క వద్ద నేమ్ బోర్డును కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. ఇందుకు ప్రతి ఒక్క అధికారి కలెక్టరేట్ ఆవరణలో మొక్కలను ఏర్పాటు చేసి సుందరంగా తయారు చేసేందుకు సహకరించాలన్నారు. కలెక్టర్, జేసీ, డీఆర్వో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. మిగిలిన అధికారులు కూడా ప్రతి ఒక్కరూ మొ క్కను నాటి దానిని ప్రతిరోజూ సంరక్షించాలని సూచించారు. జేసీ గీతాంజలిశర్మ, డీఆర్వో కె. చంద్రశేఖరరావు, ఉద్యానశాఖ అధికారి జె.జ్యోతి, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

విద్యార్థిని మృతి బాధాకరం



షర్మిల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంవీ బసవేశ్వరరావు

కోనేరుసెంటర్: ఫార్మసీ కళాశాల విద్యార్థిని గండి షర్మిల అనారోగ్యంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మసీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థిని గండి షర్మిల అనారోగ్యంతో హఠాన్మరణం చెందడంతో విశ్వవిద్యాలయంలో ఆమె చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి విశ్వవిద్యాలయంలో బాలికల వసతి గృహ భవనం అందుబాటులోకి వస్తుందన్నారు. విశ్వవిద్యాలయంలో ప్రతి రోజూ గంట పాటు డాక్టర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య వైకే సుందరకృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు డాక్టర్ ఎస్. ఉష, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కోడూరు: దివిసీమలోని ఆలయాలు బుధవారం భక్తులతో కళకళలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా కోడూరులోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఉల్లిపాలెం గోదా, రాజ్యలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణస్వా మి, హంసలదీవి వేణుగోపాల స్వామి ఆలయాల్లో నిర్వహించారు. శ్రీమన్నారాయణుడి 11 అడుగుల ఏకశిలా మూలమూర్తికి అలంకారం చేయగా, వేణుగోపాలు డికి పవిత్రాలను ధరింపజేశారు. ఆల య ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు.

కొత్త సంవత్సరం కాలు దువ్విన కోళ్లు

బంటుమిల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం యువకులు కోడి పందేలను గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారు. అర్తమూరు, యడ్లలంక, నాగేశ్వరరావుపేట, సాతులూరు తదితర గ్రామాల్లో యువకులు కోడి పందేలను జోరుగా సాగించారు. కొన్ని గ్రామాల్లో రాత్రి పూట పేకాటలు కూడా నిర్వహించినట్లు సమాచారం. అధికారులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసే పనుల్లో ఉండగా యువకులు దీనిని అవకాశంగా తీసుకుని నూతన సంవత్సరానికి పందేలతో స్వాగతం పలికారు. పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ చేస్తున్నా వారు వెళ్లగానే మరలా పందేలకు ఉపక్రమించారు. ఈ నెలలో సంక్రాంతి సంబరాల్లో బ రుల నిర్వాహకులు పందెంరాయుళ్లను ఆకర్షించేందుకుముందుగానే సన్నద్ధం అవతున్నట్టు సమాచారం.



గ్రామంలో పందేలను తిలకిస్తున్న యువకులు

నేడు లక్ష తులసి పూజ

గూడూరు: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గూడూరులో ప్రసిద్ధి చెందిన శ్రీ మాధవస్వామి ఆలయంలో లక్షతులసి పూజ మహోత్సవం గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కలపటపు నవరంగ్ కిషన్ తెలిపారు. అర్చక స్వామి నిర్వహించే శత సహస్ర బృందార్చనలో భాగంగా ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే సుప్రభాత సేవా కార్యక్రమాలతో లక్షతులసీ పూజా మహోత్సవం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.

వీడని పొగమంచు



మోపిదేవి: చలి తీవ్రత పెరిగింది. వర్షంలా మంచు కురుస్తోంది. రహదారులు మంచు పొరల మాటున కనిపించడం లేదు. బుధవారం ఉదయం 8 గంటలైనా మంచు వీడకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఎదురు వచ్చే వాహనం దగ్గరికి వచ్చే వరకు కనిపించకపోవడంతో లైట్లు వేసుకుని నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.